క్లుప్తంగా

ప్రజలు ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలి



చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : ప్రజలు ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడిలో నూతనంగా నిర్మించిన చర్చిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ప్రార్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, మాజీ సర్పంచ్ శెట్టి సురేష్, పాస్టర్ లాజర్‌పాల్, బాబురావు, వెంకటనారాయణ, సాయి, మట్టయ్య ఉన్నారు.

రెడ్డి నిత్య అన్నదాన సత్రం అభివృద్ధికి విరాళం



అన్నదాన సత్రం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డికి విరాళం అందజేస్తున్న దాత కృష్ణవేణి

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో గల రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన కృష్ణవేణి తన తల్లిదండ్రులు తాడిపత్రి గురువారెడ్డి వెంకటలక్ష్మి పేరుమీద రూ.లక్షా116ల విరాళం శుక్రవారం అందజేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్థానికంగా సత్రకమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వరరెడ్డికి ఆమె చెక్కు ఇచ్చారు. ఈ సందర్భంగా దాతను సత్రకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సత్రం కమిటీ కార్యదర్శి నాగిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చాదరిరెడ్డి, ప్రసాదరెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం



అన్నదానం ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బషీర్, నిర్వాహకులు

కోదాడరూరల్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా చివరిరోజు అన్నదాన కార్యక్రమానికి నల్లగొండ ఐటీ సెల్ సీఐ గరిడేపల్లి మహాలక్ష్మయ్య సహకరించగా మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ ఏర్పాటు చేశారు. సన్నిధానంలో 60రోజుల పాటు 22వేల మంది అయ్యప్పలతో పాటు ఇతర మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శ్రీనివాస్‌నాయుడు తెలిపారు.

ఎత్తిపోతల పథకంతో నష్టం

హుజూర్‌నగర్ : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ (ఎంబీసీ) ఎత్తిపోతల పథకంతో తీవ్రంగా నష్టపోతున్నామని బాధిత రైతులు వాపోయారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన తెలిపి డీఏఓ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గతంలో శివగంగా ఎత్తిపోతల పథకం కోసం నష్టపరిహారం తీసుకోకుండా మా భూముల్లో నుంచి పైప్‌లైన్ వేయించామని, దానివల్ల 10ఏళ్లుగా మా పంట నష్టపోతున్నామని వాపోయారు. మళ్లీ కొత్తపథకం అంటూ అదే భూమిలో నుంచి పైపులైన్ రావడం మాకు తీవ్రనష్టానికి కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు ఎస్‌కే మౌలాలి, వై.లక్ష్మారెడ్డి, వి.వెంకట్‌రెడ్డి, వి.సంజీవరెడ్డి, ధనుంజయరెడ్డి, కోటేశ్వరరావు, మదార్, తదితరులు పాల్గొన్నారు.

లచ్చయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున్‌రెడ్డి

గరిడేపల్లి : ఎర్రజెండా నాయకత్వంలో అలుపెరగని పోరాటలు నిర్వహించిన నందిపాటి లచ్చయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పొనుగోడులో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ సైదులు అధ్యక్షతన జరిగిన నాయకులు నందిపాటి లచ్చయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, దండా వెంకట్‌రెడ్డి, మేకనబోయిన శేఖర్, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, సూర్యాపేట రూరల్ కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, అర్జు, సైదయ్య, వలి, శ్రీను, నర్సయ్య, మట్టయ్య, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



హుజూర్‌నగర్ : ఉత్తర ద్వారంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



మేళ్లచెరువు : ముక్కోటి ఏకాదశి పూజల్లో పాల్గొన్న భక్తులు



నేరేడుచర్లలోని శ్రీకోదండ రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : గరుడవాహనంపై వేంచేస్తున్న స్వామి వారు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలో స్వామివారికి ప్రత్యేక పూజలు విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తర పూజ చేశారు. తదుపరి గరుడ వాహనంపై సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామి వారిని అధిష్టించి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని పలు దేవాలయాలలో శుక్రవారం ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. తెలంగాణలో ఉత్తర ముఖద్వారం కలిగిన బరాఖత్‌గూడెం శ్రీస్వయంభూ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకల సందర్భంగా భక్తులు హాజరై స్వామి వారిని ఉత్తర ముఖ ద్వార దర్శనం చేసుకున్నారు. స్వామి దర్శనం కోసం ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలోని పురవీధులలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పూజారి కందాళ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో రథంపై ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాస్, ఈఓ సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు. మునగాల ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

రేపాలలో..

మండలంలోని రేపాలలో గల శ్రీస్వయంభూ లక్ష్మీ నర్సింహాస్వామి, శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

గరిడేపల్లి : మండల కేంద్రంలోని శివాలయంలో గల శ్రీలక్ష్మీనర్సింహస్వామి పీఠం వద్ద ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తర ద్వారం గుండ శ్రీలక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో చైర్మన్ మండాది వెంకయ్య, ముత్యాల గురుస్వామి, బాలకృష్ణ, నవీన్, రాము, కృష్ణారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, సేవాకాలం, ఆరాధన, మంగళాశాసనం, గోదాదేవి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, ఆరగింపు, అనంతరం గ్రామంలోని మాడవీధుల్లో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, గ్రామస్తులు, సిబ్బంది ఉన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీగోదా భూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, రామాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశిష్ట పూజలు, ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరి నాథుని రంగభట్టారాచార్యులు, విష్ణువర్ధన్‌శర్మ, భానుకిరణ్‌శర్మ, తరుణ్‌దత్తు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పలు దేవాయాలలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

నేరేడుచర్ల : మండలంలోని పలు ఆలయాలలో వైకుంఠ ఏకాదశిని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానంగా నేరేడుచర్లలోని శ్రీకోదండ రామాలయం, విద్యానగర్‌లో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, మండలంలోని పెంచికల్‌దిన్నలోని శ్రీకోదండ రామాలయం, దిర్శించర్లలోని శ్రీకోదండ రామస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉపేంద్రశర్మ, వెంకటరమణ, ఇరువంటి శ్రీనివాసశాస్త్రీ, అన్నంబొట్ల ఫణికుమారశర్మ, నల్లూరి శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో స్వామి వారిని భక్తులు ఉత్తరద్వారం నుంచి దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది. ఆలయ పూజారులు సిరికొండ అనంతకృష్ణామాచార్యులు, పృథ్వీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : వేణుగోపాలస్వామి ఊరేగింపులో పాల్గొన్న కమిటీ సభ్యులు, భక్తులు



చిలుకూరు : చెన్నకేశవ ఆలయంలో ఉత్తరద్వారంలో పూజలు



మునగాల : బరాఖత్‌గూడెంలో ఉత్తర ద్వార దర్శనం



నడిగూడెం : సిరిపురంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మునగాల : బరాఖత్‌గూడెంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..



గరిడేపల్లి : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా పుష్పయాగం



పుష్పయాగంలో పాల్గొన్న మహిళలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వివిధ దేవాలయాలలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో మహిళలు పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అన్ని వసతులు ఉన్నాయి.. గురుకులాలకు పంపండి



సీతారాంపురం వద్ద కూలీలతో మాట్లాడుతున్న ఉపాధ్యాయిరాలు

చిలుకూరు: గురుకుల పాఠశాలలో వసతులు ఉన్నాయి.. ఉపయోగించుకోండి అంటూ చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాల వద్దకు వెళ్లి వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల వసతులు కల్పిస్తుందని చెప్పారు. 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఆర్ట్ టీచర్ డాక్టర్ సూరేపల్లి నాగజాను, ఆర్.సుజాత పాల్గొన్నారు.

పరిమితికిమించి ఎక్కించొద్దు

కోదాడరూరల్ : ఆటోలలో పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించొద్దని చెక్‌పోస్టు ఎంవీఐ ఎస్‌కె.రాజామహ్మద్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని చిమిర్యాల శివారులోని ఆర్టీఏ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఆటోడ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఎంవీఐలు కె.శ్రీనివాసులు, ఎస్‌కె.జిలానీలతో కలిసి ఆయన మాట్లాడారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో చెక్‌పోస్టు, కోదాడ ఎంవీఐ కార్యాలయ సిబ్బంది, ఆటోడ్రైవర్‌లు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అమీనాబాద్, ఖానాపురం, బొజ్జగూడెంతండా, వాయిలసింగారం, మొగలాయికోట గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రానున్న రోజుల్లో కోదాడ నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అనంతరం వాయిల సింగారంలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ.12లక్షలతో అంగన్‌వాడీ భవనం, అమీనాబాద్‌లో, అనంతగిరిలో, బొజ్జగూడెంతండాలో రూ.12లక్షలతో ఒక్కో అంగన్‌వాడీ భవనం, రూ.1.42కోట్లతో ఖానాపురం నుంచి గోల్‌తండా వరకు బీటీ రోడ్డు, అనంతగిరి క్రషర్ నుంచి కిష్టాపురం వరకు రూ.కోటి 55లక్షల 50వేలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీడీఓ షేక్ సుష్మా, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ కంటు నాగార్జున, ఈదుల కృష్ణయ్య, గేడ కొండయ్య, కంటు వేణు, ధరావత్ సైదులు, రాజీవ్ నాయక్, సింగారెడ్డి, కిరణ్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గద్దె రామారావు, చుండూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



వాయిలసింగారంలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించొద్దు

కోదాడ : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, విజయం సాధించే వరకు విశ్రమించొద్దని డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల సహకార జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో గొప్ప వ్యక్తులందరూ సామాన్య కుటుంబాల నుంచి వచ్చినవారేనని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల సీఈఓ ఎస్ఎస్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్, గంగాధర్, యాదగిరిరెడ్డి అధ్యాపకులు పాష, వీరస్వామి, వెంకటరెడ్డి, రహీమ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారావు

ధ్యానాన్ని అలవర్చుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ రోజు ధ్యానం చేయడం అలవర్చుకోవాలని హార్ట్‌ఫుల్‌నెస్ సభ్యులు ఎం.రామారావు, బీసీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ధ్యానంపై నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ధ్యానం మానసిక, శారీరక, అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. అనంతరం విద్యార్థులతో ధ్యానం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ క్రిష్ణయ్య, అధ్యాపకులు నరసింహారావు, నరసింహారాజు, నాగుల్ మీరా ఉన్నారు.

ధ్యాన సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యాన సాధనతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రముఖ ధ్యానరత్న పురస్కార గ్రహీత శైలజ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రత్నవరంలో గల శ్రీకోదండరామస్వామి ఆలయంలో నిర్వహించిన ధ్యాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ధ్యాన సాధనతో వ్యాధులను నయం చేసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన మాస్టర్‌లు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలెక్టర్‌గా, డీఈఓగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి అలరించారు. అనంతరం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తొగరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రవి, వెంకట్‌రెడ్డి, జగన్, పుష్పలత, విజయకుమారి, నాగయ్య, సైదిరెడ్డి, విజయలక్ష్మి, ఎల్లయ్య పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను మరవొద్దు

కోదాడరూరల్ : అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను, పండులను మరవద్దని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను, గంగిరెద్దుల విన్యాసం, ముందస్తు భోగి మంటలను సందర్శించి మాట్లాడారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, డైరెక్టర్ నౌమన్, టీపీసీసీ సభ్యులు సీహెచ్. లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది నాగేందర్, సురేష్, మధుసూధన్‌రెడ్డి ఉన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో ఎంఈఓ సైదానాయక్, హెచ్ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మునగాల : మండల కేంద్రంలో గల సాయిగాయత్రి విద్యాలయంలో శుక్రవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ జులియాన, క్యాషియర్ శ్వేత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ ఉషారాణి, ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ఏఓ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని అంజలి స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంజలీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

ముందస్తుగా సంక్రాంతి వేడుకలు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్, ఎస్‌వీ టెక్నో స్కూల్, సిరిపురం ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. సిరిపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బుర్రి శ్రీనివాసరావు, సాయి పబ్లిక్ స్కూల్, ఎస్‌వీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్స్ బుస్సా సులోచన, ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, డైరెక్టర్లు ఇండ్ల అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



నడిగూడెం : సిరిపురం ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



నేరేడుచర్ల : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



మోతె : వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని రిటైర్డ్ హెచ్ఎం అంకతి అప్పయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కరక్కాయలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రామినేని నర్సయ్య జ్ఞాపకార్థం అతడి కుమారుడు దాత రామినేని వీరస్వామితో కలిసి విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయి చెస్ పోటీలు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 11, 12తేదీలలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో చెస్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు 95506 85868, 9014517757ను సంప్రదించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు గ్రామంలో ఈ నెల 11, 12తేదీలలో రాజీవ్ అన్న యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు రూ.500 ఎంట్రీ ఫీజుగా చెల్లించి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులు తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రథయాత్రకు సంఘీభావం

నేరేడుచర్ల : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వెయ్యి గొంతులు..లక్ష డప్పుల రథయాత్ర శుక్రవారం రాత్రి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ రథయాత్రకు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, కోట వీరస్వామి, చంద్రయ్య, నాగయ్య ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నేరేడుచర్ల : పట్టణంలోని పినాకిల్ స్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ కళాబృందాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రవీందర్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పినాకిల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మధార్, సిబ్బంది నాగరాజు, కళాబృందం ఇన్‌చార్జ్ మల్లయ్య, గోపయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల్లో మౌలిక వసతులు

నేరేడుచర్ల : గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టే సీసీరోడ్డు నిర్మాణ పనులను మాజీ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ ప్రదీప్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మోదాల వెంకటసైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఇస్తియాక్, శ్రీను, అంకుష్ తదితరులున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మఠంపల్లి : మండలంలోని కామంచికుంటతండా పంచాయతీ పరిధిలోని బోడబండతండాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.2లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను శుక్రవారం పలువురు నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, ధరావత్ నవీన్‌నాయక్, శౌరీనాయక్, గోవిందు నాయక్, వీటీనాయక్, బాలునాయక్, మోతీలాల్, రాముడునాయక్, బాబు, బోజ్యా పాల్గొన్నారు.